క్లుప్తంగా

స్త్రీ శక్తి చాలా గొప్పది



మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ : స్త్రీ శక్తి చాలా గొప్పదని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆమె సోమవారం నల్లగొండలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో మహిళలకు ఉచిత టైలరింగ్ మిషన్లు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. మిషన్ల ద్వారా దుస్తులు కుడుతున్న మహిళలు ఇంటికి ఆర్థికంగా సహకరించే అవకాశం ఉందన్నారు. మగవారితో సమానంగా నేడు స్త్రీ అన్ని రంగాల్లో రాణిస్తుందన్నారు. మహిళలు పట్టుదలతో దేన్నయినా సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్, మహిళా అధికారులు కృష్ణవేణి, అనిత, హరిత పాల్గొన్నారు.

పంట మార్పిడితో అధిక దిగుబడి

మునుగోడు : రైతులు తమ వ్యవసాయ భూముల్లో ప్రతి ఏటా ఒకే పంట సాగుచేయకుండా పంట మార్పిడిచేస్తే అధిక దిగుబడి వస్తుందని మండల వ్యవసాయ అధికారి పద్మజ సూచించారు. సోమవారం మునుగోడు రైతు వేదికలో పంటసాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట మార్పిడితో పాటు రైతులు సహాయ ఎరువులని వినియోగించాలన్నారు. అధికంగా రసాయన ఎరువులు వాడకంతో భూమిలోని సారం తగ్గుతుందన్నారు. ఈ సమావేశంలో ఏఈఓలు నర్సింహ్మగౌడ్, యాదగిరి, నిఖిల్, రైతులు నర్సింహ్మారెడ్డి, జక్కల వెంకటేష్, యాదయ్య, నర్సింహ్మ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ఎదుట నిలిపిన ఆటో చోరీ

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెంలో ఇంటి ఎదుట నిలిపిన ఆటో చోరీకి గురైంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బోయపల్లి శ్రీను ఆటో నడుపుకొని జీవనం సాగించేవారు. రోజు వారీగా ఇంటి ముందు పెట్టి ఉదయం మళ్లీ తీసుకొని పోయేవాడు. సోమవారం తెల్లవారు జామున లేచి బయటికి వచ్చి చూసే సరికి ఆటో కనిపించకపోవడంతో ఇరువైపులా వెతికి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

పాలెంలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

నకిరేకల్ : నకిరేకల్ మండలం పాలెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం వేసవి శిక్షణ శిబిరం ఆప్రరంభించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల హెచ్‌ఎం వంటల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాడానికి ఈశిబిరం ఒక మార్గమన్నారు. వివిధ రకాల కార్యకలాపాలు.ఆటలు,విద్యా కార్యక్రమాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆపాఠశాల చైర్మన్ ఉమా, ఉపాధ్యాయులు టి.నర్సింహామూర్తి, నగేష్, కల్పన పాల్గొన్నారు.

పంచాయతీలకు వానపాములు అందజేత

మునుగోడు : గ్రామాల్లో సేకరించిన చెత్తని సేంద్రియ ఎరువుగా మార్చేందుకు అవసరమైన వానపాములను సోమవారం మునుగోడు ఎంపీడీఓ విజయభాస్కర్ పంచాయతీ కార్యదర్శులకు సోమవారం అందజేశారు. స్థానికంగా వానపాలు లేకపావడంతో హైదరబాద్‌లో కొనుగోలు చేసినా వానపాములను మండలంలోని 27గ్రామ పంచాయతీలకు అప్పగించారు. వాటిని కంపోస్టు షెడ్లలో వేసినా తడి, పొడి చెత్తల్లో ఉంచి సేంద్రియ ఎరువుగా సిద్ధం చేసి దానిని రైతులకు అమ్ముకొని ఆదాయం పొందాలని కార్యదర్శులకు సూచించారు. ఆయన వెంట మండల పంచాయితీ అధికారి స్వరూపరాణి ఉన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ

కనగల్ : మండలంలోని కురంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, జి యడవల్లి పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ కొప్పుల నర్సిరెడ్డి తల్లి కొప్పుల వెంకటమ్మ (70)ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం ఆమె మృతదేహంపై కనగల్ పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవ రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గోలి నర్సిరెడ్డి, ఓర్సు పెంటయ్య, సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, తలారి జగాల్ , పున్న కైలాస్, కొప్పుల యాదగిరి రెడ్డి, నంద్యాల లక్ష్మారెడ్డి, సూరపరెడ్డి, కొప్పుల జాన్ రెడ్డి, జెట్టి శ్యాంసుందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రీడలు

నకిరేకల్ : జూన్ 1న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినం సందర్భంగా స్థానిక మీని స్టేడియంలో నిర్వహిస్తున్న వేముల క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ పోటీలు రెండో రోజు సోమవారం కొనసాగాయి. ఉమ్మడి జిల్లా లోని పలు జట్లు ఈపోటీల్లో పాల్గొన్నారు. బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, జిల్లా నాయకులు నకిరేకంటి నరేందర్ ఈ క్రీడల్లో పాల్గొని వారిలో ఉల్లాసాన్ని నింపారు.

పన్ను చెల్లించకుంటే నోటీసులు

- నీలగిరిలో డిమాండ్ నోటీసులు అందజేసేందుకు అధికారులు సిద్ధం
- ముందస్తుగా పన్ను చెల్లించినవారు 12వేల మంది
- 32వేల మంది భవన యజమానులకు నోటీసులు అందజేత

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలోని 32 వేల మంది భవన యాజమానులకు ఆస్తి పన్ను చెల్లించాలని మున్సిపల్ యంత్రాంగం డిమాండ్ నోటీసులు పంపిణీ చేస్తోంది. పట్టణంలోని 48 వార్డుల్లో 44 వేల భవనాలు ఉండగా వాటి డిమాండ్ 2025-26 ఆర్థిక సంవత్సానికి సంబంధించి రూ.18 కోట్ల వరకు ఉంది. గత ఏప్రిల్ నెలలో ముందస్తు ఆస్తి పన్ను చెల్లిస్తే పన్నులో ఐదు శాతం రాయితీ అవకాశం కల్పించడంతో 12 వేల మంది వరకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఒక నెలలోనే సుమారు రూ.8 కోట్ల మేర ఆస్తి పన్ను వసూలు చేసి రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. మిగతా రూ.10 కోట్ల ఆస్తి పన్ను వసూలు కోసం డిమాండ్ నోటీసులు ఈ నెల 20వ తేదీ నుంచి వచ్చే 20 వ తేదీ వరకు పంపిణీ చేయనున్నారు. ముందస్తు ఆస్తి పన్ను చెల్లించిన వారిని మినహాయించి మిగతా 32 వేల మంది భవన యాజమానులకు వార్డు ఆఫీసర్ల ద్వారా డిమాండ్ నోటీసుల పంపిణీ జరుగుతోంది.



మున్సిపల్ కార్యాలయంలో పంపిణీకి సిద్ధంగా ఉన్న డిమాండ్ నోటీసులు

జూన్‌లోగా ఆస్తి పన్ను చెల్లించకుంటే వడ్డీ..

మున్సిపాలిటీల్లో సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను రెండు విభాగాలుగా ఉంటుంది. మొదటి ఆరు నెలల ఆస్తి పన్ను (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్) జూన్ నెలాఖరులోగా చెల్లించాల్సి ఉంటుంది. మిగతా ఆరు నెలల ఆస్తి పన్ను డిసెంబర్ నెలాఖరులోగా చెల్లించాలి. ఇలా ఆస్తి పన్ను చెల్లించకపోతే ఆస్తి పన్నుపై వడ్డీ పడుతుంది. ఆస్తి పన్ను వివరాలు ఆన్‌లైన్ కావడంతో జూన్ నెలాఖరులోగా పన్ను చెల్లించకపోతే ఆటోమెటిక్‌గా జూల్ నెలలో వడ్డీతో సహా చెల్లించాలని జనరేట్ అవుతుంది. ఇక్కడ వడ్డీ తీసేయడానికి స్థానిక మున్సిపల్ సిబ్బందికి ఎలాంటి అధికారాలు లేవు. ఏది జరగాలన్నా హైదరాబాద్‌లోని మున్సిపల్ ప్రధాన కార్యాలయం నుంచి చేయాల్సి ఉంటుంది.

జూన్‌లోగా ఆస్తిపన్ను చెల్లించాలి



సంవత్సరంలో మొదటి ఆరు నెలల ఆస్తి పన్ను జూన్ లోగా చెల్లించాలి. జూన్‌లో ఆస్తి పన్ను చెల్లించకపోతే అదనపు రుసుం (వడ్డీ) చెల్లించాల్సి ఉంది. పట్టణ ప్రజలు గడువులోగా పన్ను చెల్లించాలని ఇంటింటికి తిరిగి డిమాండ్ నోటీసులు పంపిస్తున్నాం. గడువులోగా ఆస్తిపన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి.

-శివరాంరెడ్డి, మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్, నల్లగొండ

అవగాహన లేక వడ్డీ కడుతున్న ప్రజలు...

మున్సిపాలిటీల్లో చాలా మందికి ఆస్తి పన్ను జూన్ నెలాఖరులోగా చెల్లించకపోతే వడ్డీ పడుతుందనే విషయం తెలియదు. దీనిపై చాలా మందిఇ అవగాహన ఉండడంలేదు. గతంలో ఆన్‌లైన్ లేని సమయంలో వడ్డీ లేకపోవడంతో ప్రస్తుతం కూడా చాలామంది ప్రజలు అదే విధానాన్ని అనుసరించి వడ్డీ కడుతున్నారు. ముందస్తు ఆస్తి పన్ను చెల్లించి ఐదు శాతం రాయితీ పొందితే ఎలాంటి అపరాద రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. పట్టణ ప్రజలు ఆస్తి పన్నుపై అదనపు రుసుం లేకుండా ఉండాలంటే జూన్ నెలాఖరులోగా ఆస్తి పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

- జూన్ 5నుంచి దర్వేశిపురం రేణుక ఎల్లమ్మ జాతర

కనగల్ : మండలంలోని దర్వేశిపురం రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు జూన్ 5 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకు సంబందించిన పోస్టర్‌ను సోమవారం హైదరాబాదులో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డ్ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మవారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు, ఏర్పాట్లు చేయాలని ఆలయ పాలక మండలిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, కార్యనిర్వహణ అధికారి జల్లపల్లి జయరామయ్య, ఎస్ రాజు, కె. రమేశ్ దుర్గమ్మ, జె. నవీన్ కుమార్ గౌడ్, ఆర్ వెంకన్న, ఎస్ రమేష్, అంజయ్య, బి సైదులు, ఆలయ అర్చకులు సీహెచ్ శ్రవణ్ కుమారాచార్యులు, ఉమామహేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ జినుకుంట్ల చంద్రయ్య, జూనియర్ అసిస్టెంట్ ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తదితరులు

ప్రభుత్వ పాఠశాలలను ప్రజలే కాపాడుకోవాలి



ప్రచార జాతాను ప్రారంభిస్తున్న యూటీఎఫ్ రాష్ట్ర కార్యదరర్శి రాజశేఖర్‌రెడ్డి

నల్లగొండ : ప్రభుత్వ పాఠశాలలను ప్రజలే కాపాడుకోవాలని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. నల్లగొండలోని గడియారం సెంటర్‌లో సోమవారం తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో ప్రచార జాతా ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల సంఖ్య తగ్గి పట్టణ ప్రాంతాల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నందున దానికి అనుగుణంగా ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల ఏర్పాటుకు కేంద్రం రూ. 500కోట్లు ప్రత్యేక గ్రాంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి , పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షుడు పాల్వాయి అంజిరెడ్డి, సూర్యాపేట అధ్యక్షుడు ధనమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంగ, నాగమణి , జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాసాచారి ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, జగదీష్ చంద్ర, శాం సుందర్, మహేష్, ఎడ్ల సైదులు, నర్రా శేఖర్ రెడ్డి, గేర నరసింహ, నలపరాజు వెంకన్న, పగిళ్ల సైదులు, కొమత్రాజు సైదులు, మురళయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



కట్టంగూర్ : ఉపాధి కూలీల వద్ద బడిబాట గురించి వివరిస్తున్న ఉపాధ్యాయులు



మర్రిగూడ : దామెరభీమనపల్లిలో..

చిట్యాల : విద్యార్థులను నాణ్యమైన విద్య కొరకు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరుతూ నేరడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను, మౌలిక వసతులను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరావు, ముశం శ్రీనివాస్, అంగన్‌వాడి టీచర్‌లు పాల్గొన్నారు.

దామెరభీమనపల్లిలో..

మర్రిగూడ : మండలంలోని దామెరభీమనపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం, ఉపాధ్యాయులు కొండ శ్రీను లు సోమవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా 'మీ పిల్లల చదువుకు మేము గ్యారంటీ' ఇస్తామంటూ గ్రామంలో వినూత్నంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని కలిమెరా, కట్టంగూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నర్రా సరళ మాట్లాడుతూ నాణ్యమైన ఉచిత ఆంగ్ల భాషలో బోధన అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ద్వారా అనేక పథకాలను ఉచితంగా విద్యార్థులకు అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రేణుక, ఉపాధ్యాయులు గంజి మరుద్వతి, నాగమణి, శోభ, మాధవి, రేణుక, అంగన్‌వాడీ టీచర్ల సరస్వతి, శోభ ఉన్నారు.

అక్రమంగా పట్టా మార్పిడి చేసుకున్న వారిపై కేసు

కట్టంగూర్ : నకిలీ మరణ ధ్రువీకరణ పత్రంతో 3ఎకరాల 27 గుంటల వ్యవసాయ భూమిని అక్రమంగా పట్టా మార్పిడి చేసుకున్న వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు, బాధితుల వివరాల ప్రకారం కట్టంగూర్ మండలం ఇస్మాయిల్‌పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 127లో చెరుకు మారయ్య పేరిట 3ఎకరాల 27గుంటల వ్యవసాయ భూమి పట్టా ఉంది. కాగ ఆయన 1990లో రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అయితే ఆ మారయ్య 2010లో మృతి చెందినట్లు కట్టంగూర్‌లోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని డాక్యుమెంట్ రైటర్ , ఇస్మాయిపల్లి గ్రామ మాజీ ప్రజాప్రతినిధి, డలం నుంచి బదిలీ పంచాయతీ కార్యదర్శి సాయంతో నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించారు. నంతరం ఆయ ప్రతంతో ఇస్మాయిల్‌పల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం , సైదులు, శంకరయ్యలు తామే వారుసలమంటూ ఫౌతి డ్యాకుమెంట్ తయారు చేయించి ఒక్కొక్కరు ఒక ఎకరం తొమ్మిదిగుంటల చొప్పున తహసీల్దార్ కార్యాలయంలో పౌతి రిజిస్ట్రేషన్ గతేడాది చేయించుకున్నారు. ఈ విషయం ఇటీవల వెలుగులోకి రావడంతో మారయ్య కుమారుడు మల్లయ్య ఫిర్యాదుతో కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

మర్రిగూడ : మండల పరిధిలోని యరగండ్లపల్లిలో మిర్యాలగూడకు చెందిన భార్యభర్తలు ఇంటిని అద్దెకు తీసుకొని ఎలాంటి అనుమతులు లేకుండా చర్చిగా మార్చిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మండల నాయకులు సోమవారం తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. అద్దె తీసుకున్న వారి ప్రతి ఆది, శుక్ర వారాల్లో వచ్చి ప్రార్థనతో పాటు మత మార్పిడిలను బోధించడం జరుగుతుందని దీంతో హిందువుల మనోభావాలకు భంగం కలుగుతుందన్నారు. వినతిపత్రం అందించిన వారిలో నారోజు కుమారస్వామి, పంగ యాదయ్య, పాత్లావత్ రాజేందర్ నాయక్, శోభన్‌బాబు, వెంకటేష్, దామోదర్, శ్రీరాములుగౌడ్, అశోక్‌రెడ్డి, వెంకటేష్, రాకొండ ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు.

రాములు ఆశయ సాధనకు కృషి చేయాలి

రామగిరి(నల్లగొండ) : సీపీఎం సీనియర్ నాయకులు గుండాల రాములు ఆశయాల సాధన కొరకు కృషిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున అన్నారు. నల్గొండ మండలం అన్నారెడ్డిగూడ గ్రామ సీపీఎం సీనియర్ నేత గుండాల రాములు అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం రాములు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న, కొత్త అంజయ్య, మాజీ సర్పంచ్ శ్రీరములు, బత్తుల బక్కయ్య, బత్తుల వెంకులు, నాయకులు బత్తుల సోమయ్య, గుండాల సైదులు, బొల్లం వెంకన్న, గుండెబోయిన యాదయ్య పాల్గొన్నారు.

నకిరేకల్‌లో తిరంగా ర్యాలీ

నకిరేకల్ : ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా నకిరేకల్ పట్టణంలో బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక కనకదుర్గ ఆలయం నుంచి ప్రారంభమై పట్టణ పురవీధుల గుండా సాగింది. స్థానిక మెయిన్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, పార్టీ కీసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి గోలి మధుసూదన్‌రెడ్డిలు మాట్లాడారు. ఆపార్టీ పట్టణ అధ్యక్షుడు గర్రె మురళి మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ నకిరేకంటి మొగులయ్య, రాష్ట్ర నాయకులు యానాల శంకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, నకిరేకల్, కేతేపల్లి మండల అధ్యక్షుడు బుడిగే సైదులు, పిట్టల వెంకట్, నాయకులు యానాల శ్రీనివాస్‌రెడ్డి, తాటిపాముల శివకృష్ణ, జిల్లా డాకయ్య, చినేని జాని, గుడుగుంట్ల సాయన్న, అయిగోని అనిత, బ్రహ్మదేర రవిశంకర్, పందాల సైదులు ,పందాల వసంత,దోడ్డోని శంకర్, ఉప్పల నాగరాజు, బండమీది శ్రీకాంత్, రాచకొండ వీర స్వామి, వేముల విజయ్, కోండెటి శ్రీను, బొంబాయి వెంకన్న, నారగోని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జనని యాత్రను సద్వినియోగం చేసుకోవాలి



జననియాత్రను ప్రారంభిస్తున్న బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి

నల్లగొండ టౌన్ : పిల్లలు లేని దంపతులకు అధునాతన సంతాన సాఫల్య పరికరాల ద్వారా వయాసిస్ ఫెర్టిలిటీ ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహిస్తున్న జనని యాత్రను సంతానం లేని దంపతులు సద్వినియోగం చేసుకోవాని కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. సోమవారం ఎన్జీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జనని యాత్రను వారు ప్రారంభించి మాట్లాడారు. పిల్లలు లేని దంపతులు సరైన వైద్యులను సంప్రదించాలన్నారు. పేద వారికి తక్కువ ఫీజుతో సేవలు అందించాలని సూచించారు. వయాసిస్ ఫెర్టిలిటీ స్పెషలిస్టు డాక్టర్ సాయి మానస మాట్లాడుతూ సంతానలేమి అనేది ఒక వైద్య పరమైన అంశం మాత్రమే కాదని పెరిగిపోతున్న సంబంధి ఆందోళన కూడా కారణమన్నారు. అధునాతన సంతాన సాఫల్య పరిష్కారాలను ప్రతి గుమ్మం వద్దకు తీసుకెళ్లడానికే జనని యాత్రను చేపట్టామన్నారు. తల్లిదండ్రులు కావాలనే వారి కోరిక నెరవేరేలా తీసుకుంటున్నామన్నారు. అనంతరం ఉచిత పెర్టిలిటీ స్క్రీనింగ్, సలహాలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ రమేష్, ఖయ్యూంబేగ్ పాల్గొన్నారు.

మధుసూదన్ రెడ్డి సేవలు మరువలేనివి



మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎంపీ చామల

మునుగోడు : తన జీవిత కాలమంతా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేసిన మధుసూదన్ రెడ్డి లేకపావడం బాధకరమని, ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన సీఎం సమీప బంధువు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెదిర మధుసూదన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సామవారం ఆ గ్రామంలో నిర్వహించిన దశదిన కర్మకు ఎంపీ హాజరై మధుసూదన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకు ముందు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై నివాళులర్పించారు. వారితో పాటు మధసూదన్ రెడ్డి కుమారులు వెదిర మెఘారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ, సీపీఐ పార్టీ నాయకులు, తదితరులు కార్యకర్తలు ఉన్నారు.

మన గ్రోమోర్ సెంటర్ తనిఖీ

నార్కట్‌పల్లి : మండలంలోని అమ్మనబోలులో మన గ్రోమోర్ సెంటర్‌ను సోమవారం మండల వ్యవసాయ అధికారి గౌతమ్ తనిఖీ చేశారు. అనంతరం స్టాక్ వివరాలకు సంబంధించిన రికార్డులన్నింటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా లైసెన్స్ పొందిన అధీకృత డీలర్ల వద్దనే రైతులు ఎరువులు, మందులు కొనుగోలు చేయాలన్నారు. అదే విధంగా కొనుగోలు చేసిన తరువాత తప్పని సరిగా రశీదును తీసుకోవాలన్నారు. విత్తనాలను సీజనల్ ముగిసేంత వరకు భద్రపరుచుకోవాలని, డీలర్లు రైతులకు నాణ్యతతో కూడిన విత్తనాలను అందబాటులో ఉంచాలన్నారు. ఎరువులు, మందులు ప్రభుత్వ నిబంధనలమేరకు ధరలను తీసుకోవాలన్నారు. ఎక్కువ ధరలకు అమ్మితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

తహసీల్దార్‌కు డీలర్ల సన్మానం



తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్‌ను సన్మానిస్తున్న డీలర్లు

మర్రిగూడ : మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన జక్కర్తి శ్రీనివాసులుతోపాటు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్‌ను సోమవారం మండల రేషన్ డీలర్లు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు సమయపాలన పాటిస్తూ వినియోగదారులకు రేషన్‌ను సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన



లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ

మునుగోడు : నిరుపేదలకు పక్కా ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం మంజూరుచేసినా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు వెంటనే మొదలు పెట్టాలని ఎంపీడీఓ విజయ భాస్కర్ కోరారు. ఫైలట్ ప్రాజెక్టులో భాగంగా మండలంలోని గుండ్లోరిగూడెంలో 18మందికి ఇళ్లు మంజూరైతే కేవలం 5 మంది మాత్రమే మొదలు పెట్టి మిగితా లబ్ధిదారులు మొదలు పెట్టకపోవడంతో వారి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం 600 చదరపు అడుగులు ఉండాలని, అది రెండు రూమ్‌లు లేదా మూడు రూమ్‌లుగా నిర్మించుకొవచ్చన్నారు. అంతే కాకుండా నిర్మాణం పనులు మొదలుపెట్టి బీస్‌మెంట్ పూర్తి కాగానే రూ. 1లక్ష అలా దశలవారిగా నగదు అందుతుందని వివరించాడు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి స్వరూపరాణి, పంచాయతీ కార్యదర్శి పుష్ప, కాంగ్రెస్ నాయకుడు జంగిలి నాగరాజు తదితరులు ఉన్నారు.

నెమ్మాని మాజీ సర్పంచ్ నర్సిరెడ్డికి నివాళి



నర్సిరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి : మండలంలోని నెమ్మాని గ్రామ మాజీ సర్పంచ్ గంట్ల నర్సిరెడ్డి అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందాడు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డిలు సోమవారం నెమ్మాని గ్రామంలో వేర్వేరుగా నర్సిరెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అలుగుబెల్లి రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, భారత్, రఘుపతిరెడ్డి, చలపతిరెడ్డి ఉన్నారు.

జూనియర్ లైన్‌మెన్ పోస్టులు భర్తీ చేయాలి

చండూరు : విద్యుత్ శాఖలో జూనియర్ లైన్‌మెన్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ 1104 రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ వెంకటయ్య డిమాండ్‌చేశారు. సోమవారం మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన మేడే సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై జెండావిష్కరించి మాట్లాడారు. ఆర్టిజన్ కార్మికులకు గ్రేడ్‌ల వారీగా ప్రమోషన్లు ఇవ్వాలని, విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న అందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఏ రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా నిరంతరం కార్మికుల సమస్యలపై పోరాడేది 1104 యూనియన్ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి శ్రీనివాసులు, అధ్యక్షుడు రాంబాబు, నాయకులు బాలునాయక్, అయూబ్, ముత్తయ్య, షరీఫ్, సజ్జుపాషా, ఎల్లేశం, ముత్యం రెడ్డి, శ్రీను, చంద్రమౌళి, వెంకన్న, యాసిన్, పరమేష్, హరిలాల్, రమేష్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



సంఘం జెండా ఆవిష్కరణలో పాల్గొన్న వెంకటయ్య, తదితరులు

19వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని వినతి

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని 19వ వార్డులో మట్టి రోడ్లు వర్షానికి బురదమయంగా మారాయని, సీసీ రోడ్లు వేసి ప్రజల సమస్య తీర్చాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ కొండూరు సత్యనారాయణ సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు. గత కమిషనర్ మంజూరు చేసిన పనులు చేపట్టకుండా ప్రస్తుత కమిషనర్ జాప్యం చేస్తున్నారని, వెంటనే పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వార్డులోని పలు కాలనీల్లో విద్యుత్ సమస్య ఉందని, వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఆయన వెంట ఎం. కిషన్, యాకల వెంకన్న, నిమ్మనగోలి శ్రీను, గిరి, కొండూరు గిరి తదితరులు ఉన్నారు.

గోవధ నిషేధ చట్టం అమలు



గోవులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న పశువైద్యాధికారి

మర్రిగూడ : రాష్ట్ర వ్యాప్తంగా గోవధ నిషేధ చట్టం అమలులో ఉందని మండల పశువైద్యాధికారి పి.సురేందర్ అన్నారు. సోమవారం అనమతి లేకుండా తరలిస్తున్న గోవుల వాహనాన్ని చింతపల్లి మండలంలోని చెక్‌పోస్టు వద్ద ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్న ఆయన అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు పశువులను అమ్ముకోవాలన్నా, కొనుగోలు చేయాలన్నా ఆ సంత రహదారి చీటీతోపాటు స్థానిక పశువైద్యుడి సర్టిఫికెట్ పొందాలన్నారు. పోలీసులు, పశువైద్యుల బృందాలతో చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు అప్రమత్తమై ప్రభుత్వ ఆదేశాలను అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యుల బృందం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

టీబీ నిర్మూలనకు కృషి చేయాలి

మర్రిగూడ : టీబీ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి పీహెచ్‌సీ వైద్యులు దీపక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పలువురికి టీబీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు టీబీ ముక్త్ భారత్ అభియాన్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీబీ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం, సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు ఉన్నారు.